జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న ప్రజాజ్యోతి జాతీయ దినపత్రికకు నిజామాబాద్ జిల్లావ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

సంప్రదించవలసిన నెంబర్లు
9493175691, 9908327950
7989694528, 9440231967



జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం- ప్రజల కోసం
## నిజామాబాద్
శనివారం, 29, జూన్ 2024
2 పేజీలు



# గోదావరి నదికి భక్తుల తాకిడి

**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 28 :**
రెంజల్ మండలంలోని కందకుర్తి త్రివేణి సంగమ గోదావరికి భక్తుల తాకిడి భారీగానే ఏర్పడింది. శుక్రవారం కావడంతో ఆరేద్ర కార్తె పుష్కరించుకుని సప్తమి కావడంతో భక్తులు గోదావరి నదిలో స్నానాలను ఆచరిస్తే పుణ్య ఫలాలు లభిస్తాయని నమ్మకం. గోదావరి నదికి కొత్తనీరు రావడంతో సప్తమి పర్వదినం సందర్భంగా నదిలో తేప్పలను వదిలి మొక్కులు చెల్లించుకుంటారు.గోదావరి నదిలో గల శివాలయంలో పూజ కార్యక్రమాలను నిర్వహించారు. మహారాష్ట్ర మరియు నిజామాబాద్ జిల్లాలోని పలు ప్రాంతాలలోని భక్తులు భారీగా రావడంతో తాకిడి ఏర్పడింది.



# ఘనంగా పి.వి. నరసింహారావు జయంతి వేడుకలు

**సిరికొండ, జూన్ 28 (ప్రజా జ్యోతి):**
భారత మాజీ ప్రధాని, భారతరత్న, బహుభాషాకోవిదుడు, భారతదేశ ఆర్థిక సంస్కరణల పితామహుడు పి.వి. నరసింహారావు 103వ జయంతిని సత్యశోధక్ పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య పి.వి. చిత్రపటానికి పూలమాలనలంకరించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ.... రాజకీయ నేపథ్యం లేని కుటుంబం లో జన్మించిన పి.వి. నరసింహారావు ఆర్థిక సంక్షోభంతో, దేశాభివృద్ధి అతాకుతలమై పోతున్న సందర్భంలో తన మేదస్సుతో ఆర్థిక సంస్కరణలను చేపట్టి యావత్ దేశాన్ని ప్రగతిపథవైపు నడిపించిన తెలుగు తేజమని కొనియాడారు.విద్యార్థిదశ నుండి వివిధ ఉద్యమాలలో పాల్గొని రాష్ట్ర, కేంద్ర స్థాయిలలో వివిధ మంత్రిత్వ శాఖలను నిర్వర్తించి తన రాజకీయ చతురతతో దక్షిణ భారతదేశం నుండి తొలి ప్రధానిగా భారతదేశ రాజకీయ యవనికపై ఒక వెలుగై వెలిగారని తెలిపారు. కవిగా అనువాదకుడిగా, భాషానిపుణిగా ఎన్నో పురస్కారాలు పొందిన పి.వి. అందరికి మార్గదర్శకుడన్నారు. నేటితరం ఆయన స్ఫూర్తితో దేశాభివృద్ధిలో భాగస్వాములయ్యేలా ప్రయత్నం చేసి నిజమైన నివాళులు అర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మూడు ఇసుక టిప్పర్ల పట్టివేత



2లో...

# విద్యార్థులకు నోటు పుస్తకలు అందజేత



**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 28 :**
విద్యార్థులు విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను చేరితే గ్రామానికి మంచి పేరు వస్తుందని మీకోసం మేము మీ సేవా సంస్థ వ్యవస్థాపకుడు రఘుపతి లక్ష్మయ్య అన్నారు. శుక్రవారం రెంజల్ మండలంలోని దూపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను అందజేశారు. మీకోసం మేము మీ సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలను అందిస్తూ వారు ఉన్నత చదువులు చదివి గ్రామానికి మంచి పేరు తీసుకు వస్తారని అన్నారు. సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎందరో అభాగ్యులకు, నిరుపేదలకు కష్టాలలో అండదండగా నిలుస్తూ ఎన్నో సేవ కార్యక్రమాలు చేస్తున్న మీకోసం మేము మీ సేవ సంస్థ నిర్వాహకులకు ప్రధానోపాధ్యాయులు గణేష్ రావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి లు సోమలింగం గౌడ్,సాయ రెడ్డి, ఉపాధ్యాయులు వెంకటలక్ష్మి, సేవ సంస్థ నిర్వాకులు అజయ్, మహేష్, గంగాధర్, సంతోష్, అభిలాష్, మహేష్, గ్రామ పెద్దలు బాబన్న, దేవిదాస్, శ్రీనివాస్, సాగర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## మూడు ఇసుక టిప్పర్ల పట్టివేత

**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 28 :**
ఇటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్నటువంటి ఇసుక టిప్పర్లను పట్టుకున్నట్లు ఎస్సై ఈ సాయన్న తెలిపారు. ఆయన కథనం మేరకు రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామం నుండి చెరువు కట్ట ప్రాంతం బైపాస్ రోడ్డు నుండి మూడు ఇసుక టిప్పర్లు వెళ్తున్నానని నమ్మదగిన సమాచారం మేరకు దాడి చేయగా మూడు టిప్పర్లను, రెంజల్ శివారులోని శివాలయం కమాన్ వద్ద పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఇసుక అక్రమార్కులు రాత్రి వేళలో ఎటువంటి అనుమతులు లేకుండా వ్యాపారం చేస్తూ, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. ఇసుక అక్రమ రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు చేస్తూ, క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు. మూడు ఇసుక టిప్పర్లను రెంజల్ తహసిల్దార్ కు అప్పగించినట్లు ఎస్సై పేర్కొన్నారు.



# పట్టణ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో బోనాలు

**బోధన్, జూన్ 28(ప్రజా జ్యోతి) :**
ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే బోనాల పండుగను శుక్రవారం కుమ్మర్ గల్లీ కి చెందిన గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకొని మహాలక్ష్మి మందిరానికి ఆటపాటలతో,డప్పు చప్పుళ్ళతో,అలంకరించిన బోనాలతో మందిరానికి చేరుకున్నారు.అత్యంత భక్తి, శ్రద్ధలతో మహిళలు అమ్మ వారికి నైవేద్యం సమర్పించి మొక్కులుతీర్చుకున్నారు.ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడ వర్షాలు విస్తారంగా పడాలని అమ్మవారిని కోరారు.మహిళలు బోనామెత్తగా చిన్నారులు, యువకులు అనందోత్సవంతో పండుగ సంబరాలు జరుపుకున్నారు. ఈ సంధర్బంగా సంఘం అధ్యక్షులు కోట అబ్బయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆనవాయితీగా జరుపుకునే ఈ పండుగను అన్నీ కులసంఘాల వారందరూ జరుపు కుంటూరని అన్నారు. వర్షాలు విస్తారంగా కురిసి పాడి పంటలు మంచిగ పండాలని ప్రజలకు ఎలాంటి వ్యాదులు ప్రబలకుండా ఉండాలని అమ్మవారి దీవెనలు మాపై ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాగిరి గంగాధర్,సుల్తాన్



సాయిలు,దాల్మల్కశంకర్, తోకల పోశెట్టి,మల్లారం నడిపి లక్ష్మయ్య,బొంత గంగాధర్,లక్ష్మణ్ దాల్ మల్క లింగం,పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హెచ్ఐవి,ఎయిడ్స్ పై అవగాహన సదస్సు

**బోధన్, జూన్(ప్రజాజ్యోతి) :**
సాయి ఆదర్శ యువతి, నెహ్రూ యువ కేంద్రం వారి ఆద్వర్యంలో శుక్రవారం బోధన్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాలలో యువతులకు హాచ్ఐవి,ఎయిడ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంధర్బంగా ప్రభుత్వ ఆసుపత్రి ఐసిటీసీ కౌన్సిలర్ రాజన్న మాట్లాడుతూ హెచ్ఐవి,ఎయిడ్స్ లపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అది అంటు వ్యాధి కాదని,అంటించుకునే వ్యాదని తెలిపారు.దేశ భవిష్యత్తు యువతపై అదార పడి ఉందని, యువత సక్రమ మార్గంలో నడవాలని సూచించారు. అలాగే ప్రభు మాట్లాడుతూ హెచ్ఐవి,ఎయిడ్స్ సోకిన వారు భయపడవద్దని ఆ వ్యాధి వచ్చిన వారిని ప్రేమగా చూడాలని,వారికి ధైర్యాన్ని ఇవ్వాలని తెలిపారు. పద్మా సింగ్ మాట్లాడుతూ.. హెచ్ఐవి ఎయిడ్స్ వచ్చినవారు భయపడకుండా ప్రభుత్వం కల్పించే వసతులను వినియోగించుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహిస్తారని దాన్ని మీరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ బాబు మాట్లాడుతూ యువత హెచ్ఐవి ఎయిడ్స్ పై లాంటి భయాందోళన గురికా వద్దని అన్నారు అటువంటి వారిని చిన్నచూపు చూడకుండా వారికి మనోధైర్యాన్ని ఇవ్వాలని తెలిపారు.



# సీజ్ చేసిన ఇసుక వేలం ద్వారా విక్రయం

**భీమ్ గల్ జూన్28 ప్రజాజ్యోతి**
భీమ్గల్ మండలం బెజ్జోరా గ్రామంలోని కప్పల వాగులో సీజ్ చేసిన ఇసుక డంప్ ను ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వేలంపాట నిర్వహించి విక్రయించడం జరిగిందని తహసిల్దార్ శ్రీలత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భీంగల్ పట్టణానికి చెందిన జంబుక నరేష్ అనే వ్యక్తి వేలంలో పాల్గొని రూ. 21,000 వేలంపాడి ఇసుక డంపు దక్కించుకున్నారని వివరించారు. కప్పల వాగులో అక్రమంగా ఇసుక డంపు నిల్వ చేశారని సమాచారం అందిన వెంటనే ఈ నెల 25వ తేదీన తనతోపాటు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ క్షేత్రస్థాయికి వెళ్లి ఆ ప్రదేశాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సుమారు 30 నుండి 35 ట్రాక్టర్ లోడ్ల ఇసుక డంప్ అక్రమంగా నిలువ చేసి ఉండడాన్ని కనుగొని దానిని సీజ్ చేశామని అన్నారు. ఇసుక డంప్ చేసిన ప్రదేశంలో నలుగురు వీఆర్ఏలను నియమించగా, వారు రాత్రంతా పర్యవేక్షణ జరిపారని తహసిల్దార్ తెలిపారు. ఆ మరుసటి రోజు అనగా ఈ నెల 26వ తేదీన ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వేలం పాట నిర్వహించి, అత్యధికంగా రూ. 21,000 వేలం పాడిన జంబుక నరేష్ కు సీజ్ చేసిన ఇసుకను తీసుకువెళ్లేందుకు అనుమతించడం జరిగిందని వివరించారు. వేలం ద్వారా సమకూరిన ఆదాయాన్ని ప్రభుత్వ ఖజానాలో జమ చేసి, జంబుక నరేష్ కు ఈ మేరకు రసీదు అందించామని తహసీల్దార్ శ్రీలత తెలిపారు.

# మాజీ స్పీకర్‌ను కలిసిన దళిత సంఘాల నాయకులు

**కోటగిరి, జూన్ 28, ప్రజాజ్యోతి**



బాన్సువాడ నియోజకవర్గ కోటగిరి మండల దళిత సంఘాల నాయకులు బాన్సువాడ ఎమ్మెల్యే మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డిని హైదరాబాదులోని ఆయన అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం నాయకులందరూ శుభాకాంక్షలు తెలిపారు.వారు మాట్లాడుతూ.. కోటగిరి ఉమ్మడి మండలాల పలు గ్రామాల దళితుల అభివృద్ధికి కృషి చేయాలని ఆయనకు కోరారు. గ్రామాలలోని సంఘాల భవనాలకు ప్రత్యేక నిధులు కేటాయించి భవన నిర్మాణాలను చేపట్టాలని విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ అధ్యక్షులు బ్యాగరి రాములు, ఎమ్మార్పీఎస్ నాయకులు గైక్వాడ్ రాము, కన్నం సాయిలు, హస్గుల విజయ్, పేగ్గు లాలయ్య, తదితరులు ఉన్నారు.

# జల్లపల్లి ఫారం గ్రామంలో గ్రామస్తుల సౌకర్యాల కొరకు బోర్ వేయుట

**మాజీ కోఆప్షన్ సభ్యులు ఎంఏ హకీమ్.**
**కోటగిరి, జూన్ 28, ప్రజా జ్యోతి.**
పోతంగల్ మండలంలోని జల్లాపల్లి ఫారం గ్రామంలో గ్రామస్తుల నీటి సౌకర్యం కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారని ఉద్దేశంతో తమ దృష్టికి తీసుకురా వచ్చినప్పుడు మాజీ కోఆప్షన్ సభ్యులు ఎంఏ హకీమ్ తన సొంత ఖర్చులతో 45 వేల రూపాయలతో 200 ఫీట్లు బోర్ వేయడం జరిగింది బోర్ లో రెండయించిన నీళ్లు పుల్లు పడ్డాయని గ్రామస్తులు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సొంత గ్రామమైన గ్రామానికి గ్రామస్తుల కొరకు ఏమైనా చేయడానికి సిద్ధంగా ఉన్నానని అని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

